తెలంగాణా సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ గారి 83వ జయంతి ఉత్సవాలను జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి వీసీ ఆచార్య ఎ.వేణు గోపాల్ రెడ్డీ , రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. యదయ్య పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు మరియు ఆయన తెలంగాణా కొసం చేసిన ప్రయత్నాల గురించి ప్రసంగించారు.

తెలంగాణకు జరిగిన అన్యాయామ పై జయ శంకర్ గారి ఆలోచన సరళి, తెలంగాణా రాష్ట్ర సాధన కొసం, ఆయన చేసిన కృషిని కొనియాడారు.

తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కొరకు అందరూ పాటు పడాలని, అప్పుడే ఆయన ఆశయం ఫలిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమానికి ఆచార్యులు గోవర్ధన్, ప్రభు కుమార్, మంజూర్ హుస్సేన్, కామాక్షి ప్రసాద్, తారా కల్యాణి, ఉపాధ్యాయులు, ఉద్యోగులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.